క్లుప్తంగా

ఘనంగా అమ్మవార్ల పండగ మహోత్సవాలు



పూజలందుకుంటున్న దుర్గమాంబ, కుంచమాంబ అమ్మవార్లు

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం గ్రామ దేవతలు శ్రీ దుర్గమాంబ, కుంచమాంబ అమ్మవార్ల పండగ మహోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల పాటు జరగనున్న అమ్మవార్ల పండగ మహోత్సవాలు జూలై 7వ తేదీ వరకు జరగనున్నాయి. గురువారం అనుపు మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరపనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. పండగ మహోత్సవం ప్రారంభం రోజున ఆలయ కమిటీ నేతృత్వంలో డప్పు వాయిద్యాలతో, బాణా సంచాకాల్చుతూ అమ్మవార్ల పండగను నిర్వహించారు.

వైభవంగా సత్తెమ్మ తల్లి జాతర



సత్తెమ్మ తల్లికి పూజలు చేస్తున్న ఆలయ కమిటీ, గ్రామ నాయకులు

అగనంపూడి: జీవీఎంసీ 87వ వార్డు పాత వడ్లపూడి టీఆర్ నగర్ ఇలవేల్పు సత్తెమ్మతల్లి అమ్మవారి జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు చేశారు. వడ్లపూడి, కణితి నిర్వాసితకాలనీల నుంచి వందలాది మంది భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొడ్డ గోవింద్, నాయకులు ప్రగడ వేణుబాబు, చిత్రాడ వెంకటరమణ, ఆడారి శ్రీను, కమిటీ ప్రతినిధులు నాగేశ్వరరావు, రాజేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక ఆలయ వార్షికోత్సవం



పూజలు చేస్తున్న కార్పొరేటర్ బొండా జగన్ దంపతులు

అగనంపూడి: జీవీఎంసీ 87వ వార్డు సిద్ధార్థనగర్‌లోని సిద్ధి వినాయక ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బొండా జగన్ దంపతులు స్వామి వారికి విశేష పూజలు జరిపించారు. కార్యక్రమంలో నాయకులు బలిరెడ్డి నాగేశ్వరరావు, ఆర్.శంకర్‌నాయక్, దాలయ్య, లోవరాజు, జాన్ రమేష్, బసవరాజ్, ప్రగడ దానయ్య, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సండే సందడి



ముత్యాలమ్మపాలెం తీరంలో ఉత్సాహంగా గడుపుతున్న సందర్శకులు

పరవాడ: ముత్యాలమ్మపాలెం, తిక్కవానిపాలెం తీర ప్రాంతాలు ఆదివారం సందర్శకులతో సందడిగా మారాయి. పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలకు చెందిన సందర్శకులు తీర ప్రాంతాలకు చేరిపోయారు. తీర ప్రాంతాల్లోని ఇసుక తెన్నులపై కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ వంటి ఆట పాటలతో సరదాగా గడిపారు. సాయంత్రం తీరంలో జలకాలాటలతో సందడి చేసి ఇళ్లకు తిరుగు ప్రయాణమయ్యారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం



బాబాకు పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఆలయ ధర్మకర్తలు తిప్పల నితీష్‌రెడ్డి, ప్రణీత తదితరులు



సాయిబాబాకు సామూహిక పూజలు చేస్తున్న మహిళలు

పెదగంట్యాడ: జీవీఎంసీ 74వ వార్డు పరిధిలోని దయల్‌నగర్‌లోని షిర్డీ సాయిబాబా ఆలయ 25వ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బాబాను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ధర్మకర్తలు తిప్పల నితీష్‌రెడి, ప్రణీత ఆధ్వర్యంలో ప్రధాన అర్చకుడు వెలవలపల్లి నాగబాబు బాబాకు విఘ్నేశ్వరపూజ, కలశ స్థాపన, సామూహిక బాబా పూజ, భస్మాభిషేకం, పూర్ణాహుతి చేశారు.సాయం సంధ్య హారతి, బాబాను పల్లకీలో ఉంచి వీధుల్లో ఊరేగించారు. మాజీ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, తిప్పల గురుమూర్తిరెడ్డి, కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, బొడ్డు నర్సింహపాత్రుడు, ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తిప్పల దేవన్‌రెడ్డి, తిప్పల, రమణారెడ్డి, తిప్పల అన్నపూర్ణ,గొందేశి మహేశ్వర రెడ్డి, ఎన్వై నాయడు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయంలో మొక్కలు నాటిన భక్తులు



ఆలయ ఆవరణలో మొక్కలు నాటుతున్న బొర్రమాంబ పారాయణ సేవా సమితి ప్రతినిధులు

అగనంపూడి: జీవీఎంసీ 79, 85 వార్డుల్లోని అగనంపూడికి చెందిన శ్రీబొర్రమాంబ పారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో బొర్రమాంబ ఆలయంలో మొక్కలు నాటారు. బొర్రమాంబ పారాయణ సేవా సమితి మొదటి వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి పసుపు, కుంకుమ, చీరసారెలు సమర్పించి దీపధూపనైవేద్యాలు సమర్పించారు. తరువాత లలిత, విష్ణు సహస్ర నామ పారాయణం చేశారు. ఈ సందర్భంగా లలిత, విష్ణు సహస్ర నామపారాయణం, భగవద్గీత పారాయణ గురుజీ రాణి, సాయిరామ్ మాతలను సత్కరించారు. తరువాత నూకాంబికా ఆలయం, పిల్లిల నాగమ్మ, పోలిపిల్లి అమ్మవారు, స్వయంభు దేవాలయం, కోదండరామ ఆలయం, పరదేశమ్మ ఆలయం, దుర్గాలమ్మ తల్లి ఆలయం వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆలయ కమిటీల చైర్మన్ చిత్రా గణేష్, రామారావు, పారాయణ సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

కబడ్డీని ప్రోత్సహించాలి



రాష్ట్ర క్రీడల శాఖామంత్రి రామ్ ప్రసాద్‌రెడ్డిని సత్కరిస్తున్న జిల్లా కబడ్డీ క్రీడాకారులు

అగనంపూడి: క్రీడా రంగాభివృద్ధికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని రాష్ట్ర క్రీడాశాఖామంత్రి ఎం.రామ్‌ప్రసాద్‌రెడ్డిని రాష్ట్ర క్రీడాకారుల అసోసియేషన్ నాయకులు వినతిపత్రంలో కోరారు. రాష్ట్ర క్రీడాశాఖామంత్రిని విశాఖ విమానాశ్రయంలో కలిసి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు కబడ్డీ క్రీడకు తగిన ప్రోత్సాహం అందివ్వాలని కోరారు. కబడ్డీతోపాటు వివిధ క్రీడ విభాగాల పరిస్థితులను వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి ఉరుకూటి శ్రీనివాసరావు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావు, ఒలింపిక్ సంఘం కార్యదర్శి సూర్యనారాయణ, జీవీఎంసీ స్పోర్ట్స్ అధికారి అప్పలరాజు, కబడ్డీ రిఫరీబోర్డు చైర్మన్ పి.అప్పారావు, పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

కార్మిక సంఘం నాయకునికి సత్కారం



కార్మిక సంఘం నాయకుడు కరణం సత్యారావుకు సత్కరిస్తున్న ఉక్కు కార్మిక సంఘం నాయకులు

అగనంపూడి: విశాఖ ఉక్కులో సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వహించిన సత్యారావు సేవలు ఎనలేనివని టీఎన్‌టీయూసీ రాష్ట్ర పాధ్యక్షుడు విల్లా రామ్మోహన్‌కుమార్ అన్నారు. అగనంపూడికి చెందిన ఉక్కు కార్మిక సంఘం నాయకులు కరణం సత్యారావు ఉద్యోగ విరమణ సందర్భంగా అగనంపూడిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉక్కులో శ్రమజీవిగా, కార్మిక సంఘం నాయకునిగా విశేష సేవలు అందించిన సత్యారావు శేష జీవితం సంతోషంగా సాగాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు బలిరెడ్డి సత్యనారాయణ, కొరాయి నాగార్జున, గంతకోరు అప్పారావు, డొక్కా రమేష్, శీరంశెట్టి బాబ్జి, పల్లా పెంటారవు, పి.వి.రమణ, ఎ.రమణారావు, రావు భాస్కరరావు, కరణం పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి అప్స ప్రతినిధుల వినతి



ఎమ్మెల్సీ చిరంజీవికి వినతిపత్రం అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు పాఠశాలల సంఘం నాయకులు

అగనంపూడి: ప్రైవేటు పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ నాయకులు వినతిపత్రంలో కోరారు. విశాఖలో ఆయనను కలిసిన అప్సా నాయకులు మాట్లాడుతూ ఈ ఏడాది పదో తరగతిలోని హిందీ, సాంఘిక శాస్త్ర సిలబస్ విద్యార్థులకు భారంగా ఉందని, వీటిని దృష్టిలో పెట్టుకొని కుదించాలని, తల్లికి వందనం పథకం ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వర్తింపజేయాలని నాయకులు వి.సుందర్‌రామ్, ఎం.జనార్దన్, టి.సింహాచలం, పి.భాస్కరరావు, గణపతిరావు, శ్రీనివాస్, సత్యం, సత్యనారాయణ, రమేష్‌నాయుడు కోరారు.

ప్రకాశరావు సేవలు అభినందనీయం



కర్రా ప్రకాశరావును సత్కరిస్తున్న నాయకులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ కార్మిక నాయకుడిగా కర్రా ప్రకాశరావు విలువైన సేవలు అందించారని సీఐటీయూ జాతీయ అధ్యక్షుడు ఎస్. కనకరావు కొనియాడారు. ఉక్కునగరంలో జరిగిన స్టీల్‌ప్లాంట్ యుఎస్‌ఈయూ ఉప ప్రధానకార్యదర్శి కర్రా ప్రకాశరావు ఆత్మీయ వీడ్కోలు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రకాశరావు తన విధి నిర్వహణలో అంకితభావంతో పని చేయడంతో పాటు కార్మిక నాయకుడిగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారన్నారు. స్టీల్‌ప్లాంట్ యూనియన్ అధ్యక్షుడు కె. సత్యం నాయుడు, డి. సురేష్‌బాబు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు డి. ఆదినారాయణ, జె. అయోధ్యరామ్, రామస్వామి, వై. మస్తానప్ప, కారు రమణ, యూనియన్ నాయకులు ఎల్.వి. రమణారావు, సి. మొఘలేశ్వరన్, ఆర్. రాజబాబు, డి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సహంగా 2-కె రన్



2కె రన్‌లో పాల్గొన్న చార్టెర్డ్ అకౌంటెంట్లు

బీచ్‌రోడ్డు : ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఆదివారం నగరంలోని చార్టెర్డ్ అకౌంటెంట్లు వికసిత్ భారత్ పేరుతో 2కె రన్ నిర్వహించారు. ఆర్కే బీచ్ నుంచి వైఎంసీఏ వరకు సాగిన ఈ రన్‌ను ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా చైర్మన్ అనిర్బన్పాల్ ప్రారంభించారు. సీఏ డే సందర్భంగా ప్రధాని పిలుపు మేరకు ఈ రన్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు, విద్యార్థులకు పుస్తక పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

సింహగిరి.. ఆధ్యాత్మిక ఝరి



స్వర్ణపుష్పాలతో ప్రదక్షిణ చేస్తున్న అర్చకుడు, భక్తులు

సింహాచలం: సింహగిరికి ఆదివారం భక్తులు పోటెత్తారు. సింహాచలేశుడిని దర్శించుకోవడానికి బారులు తీరారు. దీంతో గిరిపై ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడింది. వరాహ లక్ష్మీనృసింహస్వామికి ఆర్జిత సేవలు విశేషంగా జరిగాయి. ఉదయం 7 నుంచి స్వర్ణపుష్పార్చన నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను ఆలయ కల్యాణ మండపంలో ని వేదికపై అధిష్ఠింపజేసి విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం నిర్వహించారు. 108 స్వర్ణ సంపెంగల తో అష్టోత్తర శతనామావళి పూజ చేసి విశేషంగా హారతి అందజేశారు. ఉభయదాతలకు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదం అందజేశారు.ఆలయ ఏఈవో ఎస్.ఆనంద్ కుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

గుర్రంపై సవారీకి సై

- ముడసర్లోవలో గుర్రపు స్వారీ శిక్షణ కేంద్రం
- చకచకా షెల్టర్లు, కౌంటర్లు, రింగుల నిర్మాణ పనులు



ముడసర్లోవ రోజ్ పార్కులో నిర్మిస్తున్న గుర్రాల విశ్రాంతి షెల్టర్

ఆరిలోవ: ముడసర్లోవ ప్రాంతం కొత్తదనాన్ని సంతరించుకుంటోంది. విశాలమైన రోడ్లు, చుట్టూ పచ్చని కొండలు, మధ్యలో రిజర్వాయర్‌తో ఆహ్లాదకరంగా ఈ ప్రాంతం రూపుదిద్దుకుంది. ఇప్పుడు మరో ప్రత్యేకతను ఈ ప్రాంతం సొంతం చేసుకోనుంది. ముడసర్లోవ పార్కును ఆనుకొని ఉన్న రోజ్ పార్కులో గుర్రపు స్వారీ శిక్షణ కేంద్రం అందుబాటులోకి రానుంది. జీవీఎంసీ అధికారులు స్మార్ట్ సిటీలో భాగంగా ఈ కేంద్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగా సుమారు రూ.6 కోట్ల నిధులతో గుర్రపు స్వారీ శిక్షణ కేంద్రం నిర్మాణ పనులు కొద్ది రోజులుగా చురుగ్గా జరుపుతున్నారు. సుమారు నాలుగు ఎకరాల విస్తీర్ణం గల ఈ పార్కులో చెట్ల మధ్య దీనిని నిర్మిస్తున్నారు. ఇప్పటికే పాత పార్కు చుట్టూ ఉండే గోడలను తొలగించారు. దాని స్థానంలో కొత్తగా రక్షణ గోడ నిర్మిస్తున్నారు. పార్కు లోపల గుర్రాల విశ్రాంతి కోసం షెల్టర్లు, సందర్శకులు తిలకించడానికి షెల్టర్లు, పలు కౌంటర్లు, గుర్రాలు స్వారీ చేసే రింగుల నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి.



గుర్రాలపై శిక్షణ పొందే రింగులు

స్థానికుల హర్షం

ముడసర్లోవ ప్రాంతానికి మరో మణిహారం రానుండటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ఐదేళ్ల కిందట వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరిలోవ ప్రాంతంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని చెబుతున్నారు. ఇంతవరకు నగరంలో అందుబాటులో లేని గుర్రపు స్వారీ శిక్షణ అందుబాటులోకి రానుండటం మంచి పరిణామంగా భావిస్తున్నారు. నగరంతోపాటు ఆరిలోవ ప్రాంతానికి చెందిన ఆసక్తి గల వారు గుర్రపు స్వారీలో శిక్షణ పొందడానికి అవకాశం కలుగుతుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

స్టీల్‌ప్లాంట్‌కు పూర్వ వైభవమే ఐఎన్‌టీయూసీ లక్ష్యం



పుట్టిన రోజు వేడుకల్లో రాజశేఖర్‌కు శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ పూర్వ వైభవమే లక్ష్యంగా ఐఎన్‌టీయూసీ ముందుకు సాగుతుందని, రాజకీయాలకు అతీతంగా ప్లాంట్ పరిరక్షణకు పోరాడుతామని స్టీల్ ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. స్టీల్ ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఇంటక్ హయాంలో ఉన్న కార్మిక ప్రయోజనాలను యాజమాన్యం, కమ్యూనిస్టు సంఘాలు మంగళం పాడేశాయన్నారు. నేడు ఉద్యోగుల జీతాల కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేస్తేనే ఇరు సంస్థలకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. త్వరలో ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులను కలిసి సమస్యల పరిష్కారాన్ని కోరతామన్నారు. ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలతో ముందుకు సాగుతామన్నారు. ఈ సందర్భంగా ఆయన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాటూరి శ్రీనివాస్, మురళీరాజు, కారు రమణ, పి.వి. రమణమూర్తి, బీఎన్ రాజు, అవతారం, ప్రభాకరరెడ్డి, సాహు, పి.వి. నగేష్, బి.టి. జగదీష్, మద్ది అప్పలరాజు, గంగవరం గోపి, గౌరిప్రసాద్, మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయండి



రక్తదాన శిబిరంలో పాల్గొన్న స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ గణేష్

ఉక్కునగరం: రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేసినట్టు అవుతుందని స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ (ఫైనాన్స్) గణేష్ అన్నారు. చిన్నమిషన్ ఉక్కునగరం శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఉక్కునగరం క్లబ్, విశాఖ బ్లడ్ సెంటర్ సహకారంతో ఉక్కునగరం క్లబ్ పార్టీ హాల్-3లో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఉక్కు జనరల్ ఆస్పత్రి విభాగాధిపతి డాక్టర్ ఎ.పి. నవీన్‌కుమార్, చిన్మయ మిషన్ రెసిడెంట్ కమిషనర్ ఆచార్య స్వామి రఘువీరానందలతో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించిన శిబిరంలో 50 యూనిట్లు రక్తం సేకరించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి రంజన్, చిన్మయ మిషన్ కార్యదర్శి జయంతి కుమార్, ఎన్.వి. స్వామి, ఎస్. కుమార్, బ్లడ్ సెంటర్ ప్రతినిధి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలో రెండో దఫా కౌన్సెలింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

పెదగంట్యాడ: స్టీల్‌సిటీ ప్రభుత్వ ఐటీఐలో రెండో దఫా కౌన్సెలింగ్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఐటీఐ ప్రిన్సిపాల్ కె. శ్రీనివాసరావు ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 24లోగా ఐటీఐ.ఏపీ.జీవోవీ.ఇన్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న కాపీతో పాటు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 25న నిర్వహించనున్న వెరిఫికేషన్‌కు హాజరు కావాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. ఐటీఐలో ప్రవేశం కోసం ఈ నెల 27, 28 తేదీల్లో మొదటి దఫా కౌన్సెలింగ్‌లో మిగిలి ఉన్న సీట్లలో ప్రవేశాల కోసం అభ్యర్థులు ఏ ఐటీఐలో సీటు కావాలో ఆ ఐటీఐకి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలన్నారు. ఆర్ కార్డుదారులు దరఖాస్తులో ఎస్‌పీ అని నమోదు చేసుకోవాలని సూచించారు.

దేవస్థానంలో ఉద్యోగం ఓ వరం

ఈవో శ్రీనివాసమూర్తి



రామానుజంను సన్మానిస్తున్న ఈవో శ్రీనివాసమూర్తి, స్థానాచార్యులు రాజగోపాల్

సింహాచలం: దేవస్థానంలో ఉద్యోగం చేయడం భగవంతుడు ఇచ్చిన ఓ వరం లాంటిది.. అది కొందరికే లభిస్తుందని సింహాచలం దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి అన్నారు. సింహాచలం దేవస్థానంలో నాలాయర అధ్యాపకుడిగా పనిచేసి ఆదివారం పదవీవిరమణ చేసిన నిడమర్తి కందాడై వరాహ కృష్ణ రామానుజంను సింహగిరిపై కల్యాణమండపంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ దేవస్థానంలో ఉద్యోగం చేయడాన్ని పూర్వజన్మ సుకృతంగా భావించాలన్నారు. వైదిక వృత్తి ఎంతో గొప్పదన్నారు. రామానుజం 38 ఏళ్ల పాటు ఆదర్శంగా సేవలందించారని కొనియాడారు. స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ మాట్లాడుతూ సింహాచలం దేవస్థానం దత్తత ఆలయమైన పద్మనాభంలోని అనంత పద్మనాభస్వామి ఆయంలో నిత్య అధ్యాపక,రామాయణ పారాయణదారుగా ఉద్యోగం పొందిన రామానుజం 1992లో సింహాచలం దేవస్థానానికి వచ్చారన్నారు. 2021లో ఉపనిషత్ పారాయణ దారునిగా, 2016లో నాలాయర అధ్యాపకునిగా పదోన్నతులు పొందారని చెప్పారు. రెండుసార్లు ఉత్తమ ఉద్యోగిగా కూడా రామానుజం అవార్డులు అందుకోవడం గొప్పవిషయమన్నారు. కార్యక్రమంలో దేవస్థానం ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, ఏఈవో ఆనంద్‌కుమార్, సూపరింటెండెంట్ వెంకటరమణ, ఉద్యోగులు చక్రవర్తి, అర్చకులు పాల్గొన్నారు.